# "పైకేరావు"

రచన :
'ప్రవీణ్ సుశ్రీ'

అరెరే! ఎందుకలా! నవ్వుతారు! సైలెన్స సైలెన్స! అసలు నన్ను చూస్తుంటే మీకు నవ్వు వస్తోందా ?...హు! హు!...మిమ్మల్ని చూస్తుంటే! నా కేడ్పువస్తోంది! ఎందుకంటారా? నన్నెరుగున్న వాళ్ళంతా! నా విషాధ గాధ విన్న వాళ్ళంతా! నన్నుజూచి భోరున ఏడ్చినవాళ్ళే! వాళ్ళేడ్చిన కన్నీళ్ళే కాలవలై కడకు నదులై భారతదేశం నలుమూలలా పారుతూ! మన దేశాన్ని సస్యశ్యామలంగా జేస్తున్నది! ఇందుకే మన దేశం ఇలా ఏడుస్తూంది.

ఇందుకే నే నేడుస్తున్నా! ... అరే! మళ్ళీ మీరు నవ్వుతారేం? ఇప్పుడిక్కడ మీరుతప్ప ఇంతవరకూ ఎక్కడా! ఎపుడూ! నన్ను జూచి నవ్విన వెధవెవ్వడూ లేడు!

అసలు నేనెవర్నీ! నాకథేమిటి అనేగా మీ అనుమానం చెప్తా! చెప్తా! నాపేరు పైడిపాటి కేశవరావంటారండీ! నాదొక పెద్ద చీమ తలకాయంత కథ! నేనో ఆఫీసులో అటెండరుగా పనిజేస్తున్నా! ఇక క్వాలిఫికేషనంటారా! ఇదొక దండయాత్రల కథ. అంటే డింకల కథ! ఫస్టుఫారంలో బెస్టుగా ఢింకీగొట్టి! సెకండు ఫారంలో రైటుగా రెండు ఢింకీల్ గొట్టి! మూడవఫారంలో ముచ్చటగా మూడు ఢింకీల్ గొట్టి! నాల్గవ ఫారంలో న్యాయంగా నాల్గు ఢింకీల్ గొట్టి! ఐదవ ఫారంలో అచ్చంగా ఐదే డింకీల్ గొట్టి! ఇక ఆరవఫారంలోకొచ్చి అలానే కూలబడ్డా నా S.S.L C, రిజిష్టరు బుక్ అంతా పూర్తిగా ముగించేశా. క్లాస్ బుక్ ముంచక పోయినా!. మరెందోగాని పాస్ గాలా అపుడు ఎకాఎకిని H.M, గారి వద్దకు వెళ్ళి సార్! నేను మీ స్కూల్లో మొదట్నించీ లెక్కసరిగ్గా చదువుతున్నానుగదా! మరి ఆరవఫారం అంటే ఆరుడింకీల్ గొట్టాలి మరి రిజిష్టరులో కాగితాలేమో అయిపోయాయి. కాబట్టి నా యందు దయవుంచి ఎడిషనల్ పేపర్లు నాల్గంటే నాల్గు కుట్టివ్వండి సార్! అన్నా! ఈమాత్రం కన్సిడరేషన్ చూపించలేదాయన? ఆ మాత్రానికే! పిచ్చెక్కిన కోతిలా! ఇంగ్లీషులో కస్! బుస్ మన్నాడు. ఇక నాకు చెడ్డకోపం వచ్చింది. ఆయన మీదగాదు! ఈ వెధవ చదువుమీద. 'తూ' నా బొడ్డుబోల్! అని చదువుకి స్వస్తి చెప్పి! ఎలాగో లాగు వుద్యోగంలో దూరాను! మా ఆఫీసరు ఛ! ఛ! ఆఫీసరుగారు! ఛీ! ఛీ! కాగినవాళ్ళల్లా మాట్లాడుతున్నా నేమిటి?... అదే! మా ఆఫీసరుగారి అసలు పేరు 'శివంగి విశ్వనాధన' ఐతే! వారు ఛ! ఛ! వారు సింపిల్ గా! షార్టుకట్టులో 'సి. వి. యన్. ధన్' మని పేరు మార్చుకుని, రబ్బరు స్టాంపుల మీద చెక్కేసుకుని, గుద్దేస్తున్నాడు కాగితాల మీద! ఇక మా అడ్డగా పెరిగిన హెడ్ గుమాస్తాగాడు! చ! గారు ఏందో వాడిపేరు! చ! వారి పేరు గుంటూరు బావి చాంతాడంత పొడవు గుర్తులేదు! ఆ! గుర్తుకొచ్చింది! 'శివవీర వరశింగన్' ఆయనేమో! 'యస్. వి. యస్. గన్' అని అలాగే! మిగతావాళ్ళు నాగ్! రావ్! అని

---

సమయంలో పరమాత్మను పూజింపసాగింది, ఆమెలో కలిగిన మార్పుకి అంతా ఆశ్చర్యపోయారు.

ఎక్కడికీపోని చెంబుని పోయిందని, ఆబద్ధమాడి మంచి మనసుల నొప్పించి సొమ్ము పుచ్చుకున్నందుకు శాస్తి జరిగింది. మరుసాడు నిజంగానే అదే చెంబు పోయింది, దాంతో భార్యాభర్త లిద్దరూ తేలుకుట్టిన దొంగల్లా 'గప్ చిప్'న నోర్మూసుకు నుండిపోయారు.

చక్కగా పార్టుకట్ లో పేర్లు పెట్టేసుకున్నారు. పేర్లిటా పెట్టుకోవడం ఒక పాషనై పోయింది. ఇక నేనేనా తక్కువతిండి? ఒక శుభ ముహూర్తాన 'పి. కె. రావ్' అని పెట్టేస్కుని! అందర్కీ చెప్పేసిన! అందరూ ఫక్కున నవ్వారు! ఎందుకర్రా ఆలా నవ్వుతారు అని అడిగినా! ఒరే! పి. కె. రావ్ ఏంటిరా ఏం పీకుతా వేమిటి? ఛఛ, అగ్లీగావుంది. నీ మొఖంలా అన్నారు. నిజమే! నా మొఖం అగ్లీ గా వుంటుంది! కనీసం పేరైనా బావుండాలనిపించింది. మోజేమో తగ్గలేదు. రోజు రోజుకీ ఎక్కువౌతూంది. మళ్ళా మంచి రోజుచూసి 'పై. కె. రావు' అని తెలుగులో పెట్టుకున్నా. అంటే పైడిపాటి కేశవ రావన్న మాట!...అందరు ఆలాగే పిలవడం మొదలెట్టారు. కొంత కాలానికి 'నీవు పైకే రావు! నీవు పై కే రావు' అంటు మొదలెట్టారు. ఆదేమిటోగానీ! నాకంటే వెనుకవచ్చిన లచ్చిగాడు! బుచ్చిగాడు! పోసుగాడు! భూసిగాడు! ఎల్లిగాడు! నల్లిగాడు! మల్లిగాడు! బుల్లిగాడు! గంటయ్యగాడు! పెంటయ్యగాడు! గుమస్తాలై హెడ్ గుమాస్తాలై అడ్డంగా బలిసి కొట్టుకుంటున్నారు. మరి నాఖర్మ ఏమి కాలిందో! ఆ ఎదవ ప్రమోషన్ రాలేదు. మూడుసార్లు మోషన్స్ అవుతున్నా! నాకేమోషన్ రావడంలేదు! వస్తేనా మాధన్!గాడ్ని అడ్డగాడిద హెడ్ గుమస్తా'గన్'గాడినీ 'గన్'బెట్టి 'ధన్' మని కాల్చేద్దును.

ఒకనాడు మా ఆఫీసరుగార్ని ధైర్యంగా అడిగేసా! అసలు విషయ మేమిటని వారన్నారు 'ఒరేయ్! పైకే రావూ! నీ పేరుకుతగ్గట్టు నీవు పై కెళ్ళలేవు! పైకే రావు అన్నాడు!... ఎందుకు అని అడిగా! 'నీది ఒత్తి మట్టి బుర్రరా' అన్నాడు! 'ఓరి వీడి దుంపదగా! నాది ఒత్తిమట్టి బుర్రన్న సంగతి వీడికెలా తెల్సింది! నేను తలగోక్కున్నపుడల్లా మట్టి నిజంగా రాల్తుండేది. ఇది నిజం! అబ్బా! వీడు నిజంగా చాలా తెలివైనవాడు అనుకున్నా!...'నేను పైకి వెళ్తాను' అని అరిచా! వాడు వెళ్ళలేవన్నాడు. నాకొళ్ళు మండింది. ఏమైనాగానీ! నేను పైకి వెళ్ళాలి అనుకొని గబగబా! ఆ ఏడంతస్తుమేడ ఒకసారి ఎక్కి పరుగెత్తుకుంటూ వచ్చి, ఆఫీసరుముందు నిలబడి పళ్ళికిలించా! 'నేను పైకి వెళ్ళానుగా' అని. మా ఆఫీసరు వుగ్రుడై పళ్ళువూడేలా చెంప 'చెళ్' మనిపించేడు...పళ్ళు వూడలేదుగానీ ఆ కాస్తా వుద్యోగం వూడిపోయింది. ఎందుకలా చేసాడో నా కింతవరకూ అర్థంకాలేదు!

నేను వుద్యోగంలో పైకి రాలేకపోయినా! ఏదైనా విషయంలో పైకి వెళ్ళాలనుకున్నా!... గానీ అదీ జరుగలేదు ఈ సంఘటనా చూడండి.

ఒకసారి! నేనూ కొంతమంది వూరు వెళ్ళాల్సివచ్చింది. జట్కాపిల్చాము. అందరూ త్వరత్వరగా ఎక్కారు. నేను కావాలనే అందర్నీ ఎక్కనిచ్చి చివర కూర్చున్నా! ఆలాగైనా ఆ జట్కావాడుగానీ, ఇంకవరైగానీ 'పైకి రావయ్యా!' అంటారేమోనని నా ఆశ. ఒక్కవెధవా అన్లా!...

నాకు విసుగు పుట్టింది. జట్కా సాయిబ్బు మీద బలే కోపంవచ్చింది!...చివరికి జట్కా సాయిబ్బు కాసేపుండి. ఆలా అనకపోగా 'మీకే జరా సర్దుకోండీ సాబ్!' అంటాడేగానీ! పైకి రావయ్యా! అని అనడం లే! ఇక వుండబట్టలేక అడిగేశా!' సాయిబ్బూ! జరా సర్దుకోండి సాబ్' అనటంటూవేగాని, ఇంకా ఆలా అర్థం వచ్చే మాట ఇంకేదిలేదా? అని' క్యా! క్యా! హారే! గాడీ బోల్తా కొడ్తుంది లే! జర్గ !జర్గ! అన్నాడు.

ఇక వీడు పైకి రమ్మనడు నాక్కోపమొచ్చింది. అంతే తుర్రున క్రిందకు జారి తుర్రున బస్ స్టాండ్‌కు వెళ్ళి అప్పుడే కదుల్తున్న బస్ కడ్డీ ఎల్లాగో బల్లాగు పట్టుకొని ఫుట్‌బోర్డు మీద నిలబడ్డా! లోన ఖాళీవున్నా! ఈ కండక్టరైనా 'పైకి రావయ్యా' అంటాడేమోనని చూశా, గానీ 'ఏయ్! లోపలికి రారాదూ! అంటాడే గాని' పైకిరావయ్యా' అని అనడంలేదు. నేను వాడివైపే ఆశగా చూశాను. వాడెందుకో నావేపు కోపంగా చూచి, చెప్తుంది నీ కక్కడటయ్యా!' అనీ నా చొక్కా పట్టుకుని ఒక్క గుంజుగుంజి సీట్లో ఓబస్తాలా పడేశాడు, స్టేషనొచ్చింది. ఇక టికెట్టు తీసుకుని రైలు ఫుడ్ బోర్ట్ మీద నిలబడ్డా! లోపలున్న వాళ్ళెవరైనా దయదలచి 'పైకి రావయ్యా!' అంటారేమోనని చీ! వాళ్లూ అంతే! ఎందకీ! లోపలికిరావయ్యా! లోపలికిరావయ్యా!' అంటారేగాని 'పైకి రావయ్యా!' అని ఒక్కడు అనడంలేదు. ఇక పెట్టె ఎక్కే వాళ్లైనా 'పైకి వెళ్ళరాదూ!' అంటారేమో ననుకున్నా!...కొంతమంది నన్ను దాటి వెళ్తున్నారు మరికొందరు అలా అనకపోగా పైగా! అలా అడ్డంగా నిలబడకపోతే!... లోపలకన్నా వెళ్ళరాదూ! లేకపోతే! క్రిందకు దిగు!' అన్నారు.

ఇది మరీ బాగుంది. పైకి వెళ్ళమనకపోగా క్రిందకు దిగమంటున్నారు. ఇక లాభంలేదనుకొని నేనే లోపలికివెళ్లి కూర్చున్నా ఉహూ! ఈ జన్మలో నేక పైకిరాను. చీ! నా పేరుకు తగ్గట్టు నేనిక పైకేరాను! ఏళ్ళెవ్వరూ! అనకపోయినా! ఆ దేవుడూరుకుంటాడా! బాబూ! పైకేరావు! ఇక పైకి రానాన్నా!' అంటాడెపుడో! తప్పదద మాత్రం! ఆ! పైకే! అమ్మ బాబోయ్! వస్తా! వెళ్ళొస్తా!'

# ఇది మీకు తెలుసా?

ఆకలి ఉన్నచోట అవినీతి ఉండక తప్పదనే విషయం, తన జీవితంయిచ్చిన అనుభవంవలన తెలుసుకోగలిగింది.

ప్రేమ, కృతజ్ఞతా ఇవన్నీ పిచ్చిమాటలు. కడుపునిండా తిండి. ఒంటినిండా కండ ఉన్నప్పుడే ఆలోచించాల్సిన మాటలు.

నరకం అంటే వేరేలేదు. తన కల్మషాల మధ్య తనే బ్రతకక్క తప్పని మానవుడి ఆ వాసమే నరకం.

దరిద్రంలో బ్రతకటం అంత బాధ కాదుగాని, దరిద్రంలో బ్రతుకుతున్నామని తెలుసుకోవటం మాత్రం అపరిమితమైన బాధ.

అవినీతిలో బ్రతకవచ్చును— అంగవైకల్యంతో బ్రతకవచ్చును, ఆ పుట్టిల్ని పోగొట్టుకున్న తరువాతకూడ ఊపిరి పీల్చి జీవించవచ్చును, కాని దరిద్రంలోనూ, అశుభ్రతలోనూ బ్రతకటం చాలా కష్టం.

మొగాడయిన ప్రతివాడూ, మొగుడు కావటానికి అర్హుడుకాదు...అమాట కొస్తే భార్య కాకుండా బ్రతకగల్గిన అర్హత స్త్రీకి అసలే లేదు.

తనకోసం మగవాళ్ళు తన్నుకు చావడం కన్న తృప్తి స్త్రీకి జీవితంలో లేనేలేదు.

—['రాగజలధి' నుండి]

ప్రేమ అనేది ఉజ్జ్వల దీపకళిక లాంటిది. రెండుచేతలూ అడ్డుపెట్టుకొని రక్షించుకుంటూ వస్తేనే అది నిలుస్తుంది. లేకపోతే ప్రమాదం తప్పదు.

—టి. రామాయమ్మ